

ప్రైమ్ 2.0 కష్టాలు

- నూతన ప్రైమ్ విధానంలో కేవలం 10 రిజిస్ట్రేషన్లు జరిగితే గగనం
- సాంకేతిక లోపాలతో సతమతం పాత విధానమే మేలంటున్న లేఖర్లు
- కక్షిదారులకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రిజిస్ట్రేషన్ విధానంలో ప్రభుత్వం నూతనంగా తెచ్చిన ప్రైమ్ 2.0 విధానం రిజిస్ట్రేషన్లు జరిగే సమయంలో సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి. ప్రతిరోజు 30 దస్తావేజులు రిజిస్ట్రేషన్లు జరిగే కార్యాలయాలల్లో కేవలం 10 కూడా కాకపోవడంతో కక్షిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాత విధానం అమలు చేస్తే జీవనభతి ఉంటుందని లేఖర్లు చెబుతున్నారు. ఈ నూతన విధానం వలన కక్షిదారులే ఆన్లైన్ దస్తావేజులు తయారు చేసుకుని స్లాట్‌బుక్ చేసుకుంటున్నారు. దస్తావేజు లేఖర్లతో పనిలేకుండా నేరుగా ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్ళి రిజిస్ట్రేషన్లు చేసుకుంటారు. ఈ విధానం వలన దస్తావేజు లేఖర్ల జీవనంపై దెబ్బపడుతుందని చెబుతున్నారు. ఈ విధానం ప్రస్తుతం తిరుపతి జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలల్లో, నూతన విధానం రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. కార్యాలయ సిబ్బంది, కక్షిదార్లు ఈవిధానం వలన రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు అవస్థలు పడుతున్నారు. రిజిస్ట్రేషన్లలో కొత్త విధానంతో ఇబ్బందులు తలెత్తతున్నాయి. కార్డు విధానమే అమలు చేయాలని దస్తావేజుల లేఖర్లు కోరుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలల్లో గతనెల 28 నుండి నిరవధికంగా పెన్ దిన్చేస్తున్నారని పలువురు దస్తావేజు లేఖర్లు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పాతపద్ధతిలో రిజిస్ట్రేషన్లు చేసి దస్తావేజు లేఖర్లకు లైసెన్సు మంజూరు చేయాలని కోరుతూ కొంతమంది హైకోర్టులో పిటీషన్ వేశారు. వచ్చేనెలలో తీర్పు రానుందని దస్తావేజు లేఖర్లకు అనుకూలవంగా ఈతీర్పువస్తే అందరూ సంతోషిస్తామని లేకపోతే ఈ వ్యవస్థపై ఆధారపడిన సుమారు 5లక్షల మంది రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో స్టాంపువెండర్ల పొట్టకొడుతూ ప్రభుత్వం ఈ స్టాపింగ్ వ్యవస్థ అమలులోనికి తీసుకు వచ్చిందని 100 విలువగల నాన్ జ్యూడిషియల్ స్టాంపులు ప్రస్తుతం అందుబాటులో లేవని కేవలం రూ.50, 20, 10ల విలువగల స్టాంపులు మాత్రమే వెండర్లవద్ద అందుబాటులో ఉన్నాయని రూ.50ల స్టాంపులు కూడా అయిపోతున్నాయని ఇక రూ.20, 10ల స్టాంపులు అందుబాటులో ఉంటున్నాయని దస్తావేజు లేఖర్లు వివరించారు. ఈస్టాపింగ్ పర్మిషన్ కేవలం స్టాంపువెండర్లకు మంజూరు చేయకుండా ఎవరికి పడితే వారికి మంజూరు చేస్తున్నారని ఇటీవల తిరుపతి జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో బడ్డీకొట్లలలో వారికి కూడా ఈస్టాపింగ్ లైసెన్సు మంజూరు చేశారని స్టాంపువెండర్లు వాపోతున్నారు. భవిష్యత్తులో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు నిర్వహించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు తీసివేస్తే దస్తావేజు లేఖర్ల వ్యవస్థ స్టాంపు వెండర్ల వ్యవస్థలకే ముప్పు వాటిల్లితుందని చివరికి వీరు ఏ పనిచేయలేక నానాదుర్బర జీవితం గడపాల్సివస్తుందని వాపోతున్నారు.

టీటీడీ హెల్త్ టెండర్‌లో

వయస్సు నిబంధన మార్పు చేయాలి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

టిటిడి హెల్త్ విభాగంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ కోసం ఆన్లైన్ టెండర్ల ప్రక్రియను ప్రారంభించిందనిసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అన్నారు. సోమవారం యశోదనగర్‌లోని సిఐటియు కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్య పనుల కోసం 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలలోపు ఉన్న వారిని తీసుకోవాలని, 25శాతం మంది మాత్రమే మహిళలను, 75 శాతం మంది మగవారిని తీసుకోవాలని హెల్త్ టెండర్‌లో కొత్త నిబంధనలను పెట్టడం సరైంది కాదని అన్నారు. ఈ నిబంధనలను మార్చాలని, గతంలో ఉన్న నిబంధనల్ని కొనసాగించాలని ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను ఇంటికి పంపడానికే కొత్త నిబంధనలను తీసుకొచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 62 సంవత్సరాలకు పెంచారని, అయితే టీటీడీలో అందుకు భిన్నంగా 45 సంవత్సరాలు వయస్సు ఉన్న వారిని మాత్రమే కాంట్రాక్ట్ కార్మికులుగా తీసుకుంటామని నిబంధనలు పెట్టడం ఎంతవరకు సమంజసమనీ ప్రశ్నించారు. పాలకమండలి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి జోక్యం చేసుకొని పనిచేస్తున్న కార్మికుల్ని యధావిధిగా కొనసాగించాలని, కొత్త నిబంధనలు మార్పు చేయాలని కోరారు. టిటిడి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.సుబ్రమణ్యం మాట్లాడుతూ హెల్త్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు, ఎఫ్ఎంఎస్ కార్మికులకు ఇంతవరకు బ్రహ్మోత్సవ బహుమానం, లడ్డు, వడ కూడా ఇవ్వలేదన్నారు. వెంటనే లడ్డు వడ మంజూరు చేయాలన్నారు. పెరిగిన జీతాలను స్కిల్, సెమీ స్కిల్డ్, అన్‌స్కిల్డ్ ప్రకారం ఇవ్వాలన్నారు. విలేకర్ల సమావేశంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, నాయకులు పి.బుజ్జి పాల్గొన్నారు.

14,15 తేదీల్లో ఆశాల ధర్నా

- 36 గంటల వంటా వార్పు
- జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం సమర్పణ

జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆశాలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

ఆశా కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరికి ఆశాలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు అనుబంధ సంస్థ అయిన ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, లక్ష్మి, కష్ణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యల పరిస్కారం కోసం ఈనెల 14, 15 తేదీలలో జిల్లావైద్యాధికారి కార్యాలయం ఎదుట 36 గంటల వంటా, వార్పు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆశాలకు కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్, గ్రూప్ న్యూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆశా నియామకాల్లో రాజకీయ జోక్యం తొలగించాలని, ప్రభుత్వమే నియామకాలు చేపట్టాలని కోరారు. అలాగే రిటైర్మెంట్ కాలాన్ని 62ఏళ్ళకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించిన తరువాతే రిటైర్మెంట్ చెయ్యాలని యూనియన్ చేస్తున్నట్లు వెల్లడించారు. గత 18 సంవత్సరాలుగా పేదప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని, ప్రభుత్వం వీరిసేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని, ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. 60 సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు పనిచేయించుకొని ఆశా వర్కర్‌కు ప్రభుత్వం రిటైన్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించకుండానే తొలగించటం సరైన పద్ధతి కాదన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవ శాత్తు, అనారోగ్యంతో చాలామంది ఆశా వర్కర్లు చనిపోతున్నారని, వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలన్నారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో సిఐటియు నేతలు జిబిఎస్ మన్యం, ఆశా కార్మికులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకై పోరాడుదాం

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై విద్యార్థులుగా మనమే నడుంకట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్‌రవి పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో సోమవారం ఎస్ఎఫ్ఐ శ్రీకాళహస్తి డివిజన్ మహాసభ జరిగింది. రవి మాట్లాడుతూ నూతన విద్యా విధానం వల్ల అనేకమంది బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు చదువు దూరం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు సంక్షోభంలో కొట్టుమిట్టడుతున్నాయనీ, నాడు–నేడు అంటూ ప్రభుత్వం ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం తప్పా పట్టించుకున్న పాపన పోలేదని మండిపడ్డారు. హాస్టళ్లలో కనీసం తినడానికి నాణ్యమైన ఆహారం అందించడం లేదనీ, అరకొర వసతులతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో ప్రభుత్వ విద్యాసంస్థలలో అనేక సమస్యలు ఉన్నాయనీ, బస్సు సౌకర్యం లేక చిన్నారులు 3 కి.మీ నడుచుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. దేవస్థానం బస్సులను విద్యార్థులకు సేవలు అందించే అవకాశం ఉన్నా అధికారులు ఆ దిశగా ఆలోచన చేయడం లేదని మండిపడ్డారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో మహాసభల వేదికగా ప్రభుత్వ విద్య, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ ఉద్యమాలకు నాంది పలుకుతున్నట్లు చెప్పారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, వ్యవసాయ సంఘం నాయకులు గురువయ్య, గంధం మణి, హరీష్, మోహన్, మహేష్ పాల్గొన్నారు.

సకాలంలో పరిష్కారం చూపాలి: కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత కాలవ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్థవంతంగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇంఛార్జి కలెక్టర్ పెంచల కిషోర్‌తో కలిసి అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్లు, శ్రీనివాసులు, భాస్కర్ నాయుడు, శ్రీనివాసరావు, భవాని శంకర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు ఇలా ఉనానయి. రెవెన్యూ శాఖ 139, ఎంపిడిఓ 4, జిల్లా వైద్యఆరోగ్య శాఖ 2, మునిసిపాలిటీ 4, పంచాయతీ రాజ్‌శాఖ 1, పిడి హౌసింగ్ 2, నేషనల్ హైవే 1, జిల్లా పంచాయతీ అధికారి 6, లీడ్ బ్యాంక్ మేనేజర్ 1, పోలీస్‌శాఖ 9, విద్యుత్ శాఖ 4, వాణిజ్య పన్నులశాఖ 1, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ 1, డిఆర్‌డిఏ 3, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 2, జిల్లా పౌర సరఫరాలశాఖ 1, జిల్లా అటవీశాఖ అధికారి 2, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి 2, డిఎల్‌పిఓ 1, ఉపరవాణా శాఖ కమిషనర్ 1 వెరసి మొత్తం 187 వినతులు రావడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

'స్పందన' సమస్యలన్నీ పరిష్కరించాలి

స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ హరిత

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎక్కువమంది సమస్యలపై కమిషనర్ హరితకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాల్లో ఇచ్చే అన్ని పిర్యాధులకు తగిన పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి 17, స్పందన కార్యక్రమానికి 40 పిర్యాధులు, అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో ఉపకమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రరెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, డీఈలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు 'తిరుపతి విద్యార్థులు'

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: జాతీయస్థాయిలో జరగనున్న ఫెన్సింగ్ క్రీడల్లో తిరుపతి విద్యార్థులు ఎంపికయ్యారు. చిత్తూరులో ఈనెల 8, 9, 10వ తేదీలో 10వ సబ్ జూనియర్ అండర్– 14 అండర్–17 ఇంటర్ జిల్లా పెన్సిల్ ఛాంపియన్షిప్ పోటీలు జరిగాయి. పోటీలో అండర్–14 విభాగంలో ఇ.రమ్యశ్రీ గోల్డ్ మెడల్ సాధించింది. అండర్– 17 విభాగంలో తిరుపతి ఏటీఎం కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న జి.భవిష్య సిల్వర్ మెడల్ సాధించారు. మెడల్ సాధించిన విద్యార్థులకు గుజరాత్ రాష్ట్రంలో డిసెంబర్ 19 నుంచి 22వ తేదీ జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలో వీరు పాల్గొననున్నారు. మెడల్ సాధించిన విద్యార్థులకు టీటీడీ స్కూల్స్ టేక్ వండర్, ఫెన్సింగ్ కోచ్ గోపి నాయుడు అభినందించారు.

అర్హులైన జూనియర్ న్యాయవాదులు

'లా నేస్తం'ను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



లా నేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ : అర్హులైన జూనియర్ న్యాయవాదులు వైయస్సార్ లా నేస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2023- 24 విద్యా సంవత్సరానికి రెండో విడతగా వైయస్సార్ లా నేస్తం లబ్ధిదారులకు తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో బ్యాంకు ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ లబ్ధిదారులు, అధికారులు వర్చువల్ విధానంలో కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైయస్సార్ లా నేస్తం కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన యువ లాయర్లకు వత్తిలో నిలదొక్కుకునే మూడేళ్ల పాటు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ 60,000ల వంతున అందిస్తున్న విషయం తెలిసేందేనని అన్నారు. నేడు ఈఏడాదికి సంబంధించి రెండవ విడతగా జిల్లాలోని లబ్ధిదారులకు రూ.50లక్షల 30వేలు మంజూర అయిందని, మంజూరైన మెగాచెక్కును లబ్ధిదారులకు అందించారు. 2023 జూలై మాసంలో 171 మంది జూనియర్ లాయర్లకు, ఆగస్టు 170, సెప్టెంబర్–170, అక్టోబర్ 173, నవంబర్ 166, డిసెంబర్– 156 మందికి ఒక్కొక్కరికి నెలకు రూ.5000లు వంతున ఆరు నెలలకు రూపాయలు 50 లక్షల 30 వేలు లబ్ధి చేకూరిందని తెలిపారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి - గూడూరు టౌన్: మిచౌంగ్ తుపాను వలన గూడూరు మండల పరిధిలోని గ్రామాల్లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులు వేసిన వరి నారు ఇటీవల వచ్చిన తుపాను వలన కొట్టుకుపోవడం జరిగిందని,పొలాలుల్లో వరద వలన ఇసుక వచ్చి చేరిందన్నారు. ప్రతి రైతు సుమారు రూ.10 నుండి 25 వేలు వరకు నష్టపోవడం జరిగిందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు ఉచితంగా వరి విత్తనాలు నష్ట పరిహారాన్ని చెల్లించాలన్నారు. సీపీఎం సెంట్రల్ శాఖా కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లడుతూ ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బివి.రమణయ్య, సురేష్, బి.చంద్రయ్య, ఆడపాల ప్రసాద్, పామంజీ మణి, గుర్రం రమణయ్య, పాల్గొన్నారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని శ్రామిక్‌నగర్‌లో నివసిస్తున్న 24 కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన వరద సాయం అందలేదని ఇకనైనా అధికారులు స్పందించి బాధితులకు సహాయం అందించాలని. శ్రామిక నగర్ వాసులతో కలిసి సీపీఎం పార్టీ నాయకులు ఆర్డీవో కిరణ్‌కుమార్‌కి వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, బాధితులు

తుపాను ను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

అఖిలపక్ష నాయకులు డిమాండ్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రాష్ట్రంలో తుపాను, కరువు నష్టాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో సోమవారం బైరాగిపట్టెడ సిపిఐ కార్యాలయంలో అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జయచంద్ర, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.వెంకయ్య, జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇన్చార్జ్ కిరణ్ రాయల్, టిడిపి నాయకులు కార్పొరేటర్ ఆర్‌సి.మునికష్ణ మాట్లాడుతూ తుపాన్ వల్ల తిరుపతి జిల్లాలో అత్యధిక శాతం పోయారని, అరకొర పండించిన పంటలన్నీ నీళ్లపాలు అయ్యాయని అన్నారు. అత్యధిక శాతం సూళ్లూరుపేట, గూడూరు, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గంలో నష్టం వాటిల్లిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి జిల్లాలో పర్యటించిన ఒక్క రూపాయి కూడా నష్టపోయిన రైతాంగానికి సహాయ సహాయక చర్యలు అందించలేదని విమర్శించారు. కేంద్రం నుండి జాతీయ విపత్తు నిధులు అడగలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, కేంద్ర ప్రభుత్వం కూడా తుపాను నష్టం జరిగిన పట్టినట్లు వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తుపాను నష్టం, అదేవిధంగా కొన్ని రాయలసీమ జిల్లాలలో కరువు విలయతాండవం చేస్తుందని జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణమే 10000 వేల కోట్లు సహాయ అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఈనెల 14వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తులసి రాజన్, రైతు సంఘం నాయకులు బెల్లంకొండ శ్రీనివాస్, నగర కార్యవర్గ సభ్యులు బండి చలపతి, ఎన్.శివ, కేవైరాజా, పద్మనాభ రెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర పోస్టర్లు తిరుపతి జిల్లా క్రీడాధికారి సయ్యద్ సాహెబ్, ఒలంపిక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా క్రీడల్ని ప్రోత్సహించేందుకు, గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి వరకు అన్ని క్రీడల్ని నిర్వహించేందుకు, ప్రభుత్వం నిధుల్ని మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ క్రీడల ద్వారా ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్రానికి, దేశానికి అందించనున్నారని తెలిపారు. అలాగే తిరుపతిలో క్రీడాభివద్ధికి ఒక స్టేడియంను కూడా ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.శ్రీధర్, కోశాధికారి సాయికుమార్, టైక్వాండ స్టేషన్ కార్యదర్శి పి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

శివుని సేవలో సంజీవ్ గోయంకా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్పీఎస్జీ మల్టీ నేషనల్ కంపెనీ అధినేత సంజీవ్ గోయంకా సోమవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. తనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలుకగా, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తికే ప్రఖ్యాతిగాంచిన కలంకారి కండువాను కప్పి, స్వామి అమ్మవారి జ్ఞాపికలను తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో బియ్యపు శ్రీపవిత్ర రెడ్డి, బియ్యపు ఆకర్ష్ రెడ్డి, ఈవో రామారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తికి ఆర్‌పిఎస్‌జి సాఫ్ట్‌వేర్ కంపెనీ

హామీ ఇచ్చిన సంజయ్ గోయంకా

శ్రీకాళహస్తి నియోజవర్గం రేణిగుంట ఇండస్ట్రియల్ కారిడార్‌లో ప్రముఖ ఆర్పిఎస్జి సాఫ్ట్‌వేర్ కంపెనీని తీసుకురానున్నట్లు ఆ కంపెనీ అధినేత, వ్యాపార దిగ్గజం సంజయ్ గోయంకా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి హామీ ఇచ్చారు. సంజయ్ గోయంకా సోమవారం ముక్కంటిని దర్శించుకునేందుకు శ్రీకాళహస్తికి విచ్చేశారు. ఆయనకు దర్శన ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే శ్రీకాళహస్తి ప్రాంతంలో ఆర్పిఎస్జి సాఫ్ట్‌వేర్ కంపెనీని ఏర్పాటు చేస్తే, స్థానికంగా ఉన్న ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయనీ, ఆ దిశగా ఆలోచించాలని సంజయ్ గోయంకా ముందు ప్రతిపాదించారు. సానుకూలంగా స్పందించిన గోయంకా త్వరలోనే ఆర్పిఎస్జి ప్రతినిధులను పంపి కంపెనీ ఏర్పాటుకు సన్నహాలు సన్నాహాలు చేస్తామని హామీ ఇచ్చారు.

'క్లాట్' లో కౌటిల్య విద్యార్థులకు

జాతీయ స్థాయి ర్యాంకులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి ఎంఆర్.పల్లి సర్కిల్ వద్ద ఉన్న 'కౌటిల్య' సంస్థకి చెందిన ముగ్గురు ఇంటర్మీడియట్ విద్యార్థులుకు ఈనెల 10న దేశవ్యాప్తంగా విడుదలైన జాతీయస్థాయి 'క్లాట్' (కామన్ లా అడ్మిషన్ టెస్ట్) పరీక్షలో టాప్ ర్యాంక్‌లు సాధించారు. వీరితో పాటు మరికొంత మంది కౌటిల్యా విద్యార్థులకు జాతీయస్థాయి టాప్‌ర్యాంక్లు సాధించారు. ఈ విద్యార్థులను కౌటిల్యా సంస్థ డైరెక్టర్ శ్రీధర్, ఫ్యాకల్టీ ఎన్ఎస్ రెడ్డి, తదితరులు అభినందించారు. టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు వివరాలు ఇలా ఉన్నాయి. కదిరి రుషీత సంహితకు ఆల్ ఇండియా 1364 ర్యాంకు (89 మార్కులు) సాధించింది. ఈ అమ్మాయి తిరుపతి చిన్మయి విద్యాలయ స్కూల్‌లో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నది. ఈమె తండ్రి కదిరి నరేష్‌బాబు మెడికల్ ప్రాక్టీషనర్‌గా పని చేస్తున్నారు. ఎస్.యశ్వంత్ అనే అబ్బాయికి 75.25 మార్కులు (క్యాటగిరీ ర్యాంకు 1096) సాధించాడు. ఇతను చిత్తూరులోని నారాయణ కాలేజీలో ఇంటర్ పూర్తిచేసాడు. ఇతని తండ్రి వి.సుబ్రమణి ఆర్‌టిసిలో కండక్టర్‌గా పని చేస్తున్నారు. వీరితో పాటు మరికొంత మంది విద్యార్థులు కూడా ర్యాంకులు సాధించారు.

నృత్యంలో పుత్తూరు బాలిక రాష్ట్ర స్థాయికి ఎంపిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కార్వేటినగరం డైట్ కళాశాలలో, జిల్లా స్థాయిలో జరిగిన కళా ఉత్సవ్‌లో పుత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల పుత్తూరుకి చెందిన బాలికలు మేఘన (తొమ్మిదవ తరగతి) విజువల్ ఆర్ట్స్ ఎన్ గోపిక జానపద నృత్యం విభాగంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎ శ్రావణి, శాస్త్రీయ సంగీతం, గాత్రం విభాగంలో ఎం. నిత్య శాస్త్రీయ నృత్య విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు.

భావితరాల భవిష్యత్తు కోసమే ఉద్యమం: చలసాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): విభజించిన ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇస్తామని నాడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని బిజెపి ప్రభుత్వం విస్మరించిందని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మొదటి సంతకం ప్రత్యేక హోదా ఫైల్ పై పెడతారని కాంగ్రెస్ తీర్మానం చేసిందని తాము భావి తరాల భవిష్యత్తు కోసమే ఉద్యమిస్తున్నామని ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులతో కలిసి చలసాని మాట్లాడారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఇవ్వకపోగా ఆంధ్రప్రదేశ్ కి రావలసిన పరిశ్రమలను గుజరాత్‌కు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష యాభై వేల కోట్ల ఖర్చుతో ముంబై నుండి గుజరాత్ కు మోడీ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు తీసుకుపోలేదా ? అని ప్రశ్నించారు. 25 మంది ఎంపీలను ఇస్తే వైసిపి కేంద్రంలోని పెద్దల మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని ప్రకటించి, నేడు అధికారం చేపట్టాక ఆ విషయం గాలికొదిలేశారన్నారు. వారి వారి స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర అభివృద్ధిని, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టవద్దన్నారు. కులం మతం పేరుతో విభజించి పాలించే బిజెపి సంస్కృతి నుండి ప్రజలు చైతన్యవంతులుగా ఆలోచించి ప్రత్యేక హోదా ఇచ్చే వారికి పట్టం కట్టాలని సూచించారు. ప్రత్యేక హోదా ప్రస్తావించిన వారిని, పోరాడే వారిపై కేసులు బనాయించడం మంచి పద్ధతి కాదన్నారు. చరిత్ర కలిగిన తెలుగువారిని చిన్న చూపు చూస్తూ తెలుగు నేల అభివృద్ధి చెందకుండా నిరోధకులుగా బిజెపి నాయకుల వ్యవహార శైలి ఉందన్నారు. వైసిపి, టిడిపి, జనసేన కేవలం రాజకీయం కోసం పాకులాడుతున్నారే తప్ప, రాష్ట్ర భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించడం లేదని, పవన్ కళ్యాణ్ ప్రత్యేక హోదా పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ప్రత్యేక హోదా కోసం కలిసి వస్తానని ప్రకటించారన్నారు. ఇందుకు రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రత్యేక హోదా పోరాటానికి మద్దతుగా నిలవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ ఎందరో బలిదానం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటు పరం చేయాలని చూస్తోందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు ఇవ్వలేదన్నారు. చివరికి తిరుమల శ్రీవారి ఖజానాకు ఎసురు పెట్టడానికి శ్రీవాణి ట్రస్టు పేరుతో నగదు బదలాయింపు కుయుక్తి పనులు చేస్తున్నారన్నారు. తెలుగు ప్రజలకు బిజెపి తీరని ద్రోహం చేసిందని, హోదా కోసం హోదా సాధన సమితి

- హోదా పోరాటానికి సిపిఎం మద్దతు
- వామపక్షాల మీడియా సమావేశంలో కందారపు మురళి

మాట్లాడుతున్న ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాస్

పోరాటానికి సిపిఎం మద్దతు ఇస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్ కి ఒక సంజీవని అన్నారు. గడిచిన సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ప్రశ్నించే గొంతుకలను పోలీసు కేసులతో భయపెట్టడం సరికాదన్నారు. ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు పెంచలయ్య మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధన సమితి పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధి కోల్పోయిన నిరుద్యోగులు, మేధావులు, మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ బీజేపీ హామీకి తొమ్మిది ఏళ్ళ గడిచాయని, ప్రజలు ఇప్పటికైనా ప్రత్యేక హోదా సాధించుకోవడం కోసం కలసికట్టుగా కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు.

క్రైం న్యూస్

అక్రమ మద్యం తెస్తే జైలు శిక్ష తప్పదు: సెబ్ సిఐ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అక్రమంగా పుదుచ్చేరి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు సంబంధించిన ప్రజా రవాణా బస్సులో మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ఆర్టీసీ ఉద్యోగులను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ సిఐ నాగరాజు రెడ్డి కటకటాల వెనక్కి పంపారు. సిఐ నాగరాజు రెడ్డి కథనం మేరకు.. పుదుచ్చేరి నుండి తిరుపతికి అలిపిరి డిపో ప్రజా రవాణా బస్సుల డ్రైవర్ వైబీసీ రెడ్డి 60 మద్యం బాటిళ్లను అక్రమంగా తీసుకుని వస్తుండగా ఆదివారం ఏపీఎస్ఆర్టీసీ ఉపవస్థీకరణ అధికారి ఎం. రమణ సిబ్బంది గుర్తించి సదరు డ్రైవర్, మద్యం పార్సిలను ఎస్ఈబి స్టేషన్లో అప్పగించారన్నారు. విచారణలో భాగంగా డ్రైవర్ వైబీసీ రెడ్డి అలిపిరి డిపో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మర్రిచెట్టు వాసు తనకు పుదుచ్చేరి నుండి మద్యం బాటిళ్లను తెచ్చి ఇవ్వాలని, అందుకు ఒక్కొ బాటిల్ కు వంద రూపాయలు కమిషన్ ఇస్తానని చెప్పడంతో వైబీసి రెడ్డి పుదుచ్చేరి నుండి 60 మద్యం బాటిళ్లు తీసుకొని వచ్చాడన్నారు. మర్రిచెట్టు వాసును, డ్రైవర్ వైబీసి రెడ్డిని రిమాండ్ కు తరలించామన్నారు. ఎవరైనా పక్క రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్ కు మద్యం అక్రమంగా తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ మద్యంపై సమాచారం ఇవ్వాలనుకుంటే వారు 9449025412 నంబరుకు ఫోన్ చేయాలని సిఐ నాగరాజు రెడ్డి కోరారు. ఈ దాడులలో ఎస్ఐ సుబ్రమణ్యం, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రాజు, మనోహర్, కానిస్టేబుల్ చిరంజీవి, వినోద్ కుమార్, వీరాస్వామి పాల్గొన్నారు.

ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ వివాహిత మృతి

ప్రజాశక్తి- నాగలాపురం: నాగలాపురం మండల కేంద్రంలో మూడు రోజుల క్రితం నిషా అనే వివాహిత ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. తిరుపతిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. నిషా కు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు, బంధువులు రహదారిపై ధర్నా నిర్వహించారు. భర్త శర్మ వివాహేతర సంబంధాన్ని నిలదీయడంతో భార్యపై దాడి చేసి అవమానించడంతో మనస్థాపం చెంది నిషా ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. నిషా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

13 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: ద్విచక్ర వాహనాల చోరీ దొంగలను అరెస్టు చేసి 13 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను రిమాండ్ కు పంపినట్లు పుత్తూరు డిఎస్‌పి వై శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరి మండలం తడుకు పేట గ్రామానికి చెందిన డి బాలాజీ కుమారుడు దేవేంద్ర(22), అదే గ్రామానికి చెందిన చంద్రారెడ్డి కుమారుడు హరి(23), కీల పట్టు దళితవాడకు చెందిన మునస్వామి కుమారుడు ఎం నరేష్ బాబు(29), పుత్తూరు మండలం ఉత్తరపు కండ్రిక ఒక చెందిన మార్కండేయులు కుమారుడు మార్టిన్(23), అదే గ్రామానికి చెందిన లేట్ బి రోశయ్య కుమారుడు బాదురు రేవంత్ కుమార్(22) లు కలిసి ఏర్పడి పుత్తూరు, నగరి, వడమాల పేట, నారాయణ మనం తదితర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తూ నరేష్ బాబు తన సొంత ఆటోలో వచ్చి చోరీకి పాల్పడే ప్రాంతంలో కాపలా కాసేవాడు. ఆ తర్వాత వారు వాహనాన్ని చోరీ చేసేవారని తెలిపారు. ఇటీవల ద్విచక్ర వాహనాల చోరీ పై ఫిర్యాదులు రావడంతో పుత్తూరు సిఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వడమలపేట ఎస్సై రామాంజనేయులు, పుత్తూరు ఎస్సై వెంకట మోహన్, క్రైమ్ బ్రాంచ్ ఏఎస్ఐ రాజులతో ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం వారికి అందిన సమాచారం మేరకు పుత్తూరు నగరి రోడ్డులోని నందిమంగళం మరాఠీ గేటు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనం చోరీకి పాల్పడి నగరి వైపు వెళ్తున్న ఐదుగురుని పోలీసులు పట్టుకున్నారు. 10 లక్షల రూపాయలు విలువైన 13 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

పారిశుధ్య పనులు బాధ్యతతో చేయాలి: డీఎల్‌పిఓ

ప్రజాశక్తి - బాలాయపల్లి: పల్లెల్లో పారిశుధ్య పనులు బాధ్యతతో పనిచేయాలని గూడూరు డివిజన్ డిఎల్ పీఓ వెంకట రమణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వెంగమాంబ పురం మండల కేంద్రంలో చేస్తున్న పారిశుధ్య పనులు పరిశీలించారు.

పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్న డీఎల్‌పిఓ

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది బాధ్యత గా పనిచేసి గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేకమైన చర్యలు చేపట్టాల్సిన బాధ్యత పంచాయతీ సిబ్బందిపై ఉందన్నారు. ఇళ్ల మధ్య మురుగు గుంతలలో నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవలసిన బాధ్యత పంచాయతీలపై ఉందన్నారు. అంటు వ్యాధులతో అనారోగ్యానికి గురి అయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి శ్రీనివాసులు, వెంగమాంబపురం పంచాయతీ కార్యదర్శి పిదయాకర్, బాలాయపల్లి పంచాయతీ కార్యదర్శి జె లీలావతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బియన్ కండ్రిగ మండలంలో కంచన పుత్తూరులో తుపాను బాధితులకు వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ గేడితొట్టి గురవయ్య సుమారు 150 కుటుంబాలకు మండల తహశీల్దారు భార్గవి చేతుల మీదుగా బియ్యం, వంట నూనెలు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బియన్ కండ్రిగ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉగ్గు మూడి గురునాథం (సంధ్య) సోషల్ మీడియా కన్వీనర్ యనమల ప్రసాద్ పాల్ సీనియర్ నాయకుడు సాయి నాయుడు, పంచాయతీ సెక్రటరీ ఇందిరమ్మ గ్రామ వైసిపి కర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -రేణిగుంట : రేణిగుంట మండలం కృష్ణాపురం ఎస్టి కాలనీ, ఆర్ మల్లవరం ఎస్టీ కాలనీ లోని తుపాన్ బాధితులకు అమెజాన్, డొనేట్‌కార్ట్ సౌజన్యంతో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బియ్యం, పది రకాల నిత్యావసర సరుకులు,దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజును గ్రామస్తుల తరపున సర్పంచ్ ముదిరాయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపురం సర్పంచ్ ముదిరాయులు, ఏఎన్ఎం రేవతి,ఆశ వర్కర్ లక్ష్మీప్రసన్న, సచివాలయం సిబ్బంది లీలా ప్రియ, ఆయేషా, అంగన్‌వాడీ కార్యకర్త ధరణి,ఆషా సిబ్బంది శ్రీనివాసులు, బాలరాజు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఒకటవ సచివాలయంలో అంబేద్కర్ నగర్, శాంతి నగర్, పరిధిలోని తుపాను బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, నూనె, యర్రగడ్డలు, కందిపప్పును వార్డ్ ఇన్‌ఛార్జి దాసరి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టిక ఆహారం పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మనపాటి శ్రీనివాసులు దాతృత్వంతో గర్భిణులకు పౌష్టిక ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆస్పత్రి సూపరింటెండెంట్ షరీనా డాక్టర్ రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ షరీనా మాట్లడుతూ గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు నాగరాజు, చెంచునారాయణ, ప్రభాకర్, ఇబ్రహీం, బాబు, జగదీష్, సాయి, రామమోహనరావు పాల్గొన్నారు.

టీటీడీ అధికారులకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాలను గతంలో ఇచ్చిన విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం మేనేజ్మెంట్ వారు నేరుగా మంజూరు చేస్తున్నందుకు ఉద్యోగులందరి తరపున కతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు చీర్ల కిరణ్ తెలిపారు. ఉద్యోగుల కోసం కేటాయించిన స్థలాన్ని ఆ సంఘం నాయకులు సోమవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో రంగా నాయక్, హేమలత, సి.సునీల్ కుమార్, శ్రీహరి, రేఖ, కొప్పర్తి శివ, వంకీపురం పవన్, మణికంఠ, గంట భరత్, ధరణి కుమార్, పూల హరికష్ణ, రూప్ సాగర్, అంకయ్య, జల్లా శివ ప్రసాద్, యుగంధర్ పాల్గొన్నారు.

భారతీయ భాషోత్సవ్‌లో ఎంఈఓ

ప్రజాశక్తి - పిచ్చా టూరు: మండలంలోని పాఠశాలల్లో భారతీయ భాషోత్సవ్ లో భాగంగా సుబ్రమణ్యం భారతి జన్మ దినాన్ని పురస్కరించుకుని ఆయన జీవిత చరిత్ర, దేశానికి, భాషకు, సాహిత్యానికి చేసిన కృషి, సంఘ సంస్కర్తగా చేసిన సేవలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక , ప్రాథమికోన్నత, పాఠశాలలు పిచ్చాటూరు, అప్పంబట్టు, రామగిరి విద్యార్థులు, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం భారతి రచనలు, కవితలను చెప్పారు. ఫాన్సీ డ్రెస్ పోటీలు, ఏకపాత్రాభినయం, సాంస్కృతిక కార్యక్రమాలు (పాటలు, నృత్యం) నిర్వహించి విద్యార్థులకు బహుమతులు, స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి హేమ మాలిని, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయురాలు మీరా కస్తూరి భాయ్, సంగీత, అశ్విని, కవిత, వేండామని, బాలాజీ, జయ ప్రకాష్, నరేష్ పాల్గొన్నారు.

ఆర్ఆర్ఎంఎం పట్టణ కమిటీ ఎంపిక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాధా-రంగా మిత్ర మండలి పట్టణ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఆమండలి శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు సిద్ధులుగారి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పగడాల ప్రతాప్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎం.గోపాల్, సహాయ కార్యదర్శిగా ఎం.సతీష్ కుమార్, సలహా మండలి సభ్యులుగా పగడాల సుధాకర్, పర్వతాల నవనీతయ్య, పివి ప్రసాద్ నియమితులయ్యారు. రాధా-రంగా ఆశయాల సాధన కోసం సమంత పాటుపడతామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. కొట్టెడి మధు శేఖర్, వేణుగోపాలనాయుడు, పివి రావు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను పరిష్కరించండి

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలో వివిధ సమస్యలపై వచ్చిన స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని వీఆర్వోలను తహశీల్దార్ జి చిన్న వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు స్వస్తి

ప్రజాశక్తి- దొరవారిసత్రం: తుపాను ప్రభావం వీగిపోయి వారం రోజులు కావస్తోంది. మండలంలో తెగిన రోడ్లకు మరమ్మతులు కరువయ్యాయి. ఆర్అండ్‌బి అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. పలు గ్రామాలకు నేటికీ రోడ్డు మరమ్మతులు చేయకపోవడంతో ఆయా గ్రామ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇందుకు నిదర్శనం తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం మీజూరు ఆర్ అండ్ బి రోడ్డు పులికాట్ సరస్సులో పూర్తి స్థాయిలో ధ్వంసమైన ఆ గ్రామ ప్రజలు నేటికీ రాకపోకలకు తీవ్ర విఘాతం ఏర్పడింది. అటు వారి నిత్యావసర సరుకులు కొనుగోలు చేసుకునేందుకు సమీప పట్టణమైన సూళ్లూరుపేటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది ఆ గ్రామాల్లో నేడు రోగాలకు గురైన ఎందరో అందుబాటు

గాయపడిన వ్యక్తి ప్రాథమిక చికిత్సకు పులికాటే మార్గం

వైద్యంతోనే సరి పెట్టుకోవాల్సి వస్తోంది ప్రమాదవశాత్తు ప్రజలకు అత్యవసర చికిత్స పొందేందుకు 108 వాహనం ఆ గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి సోమవారం కారికాడు గ్రామానికి చెందిన దూడల వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు ఎరువులు వేసుకొని వెళుతున్న ఎద్ల బండి కింద పడిపోవడంతో అతని కాలు పైకి ఎక్కి విరిగిపోయింది. ఆటో నిమిత్తం ఏ వాహనంలో తీసుకుని వెళ్లే అవకాశం లేక గ్రామస్తులే గాయపడిన వ్యక్తిని మంచంపై వేసుకొని పులికాట్ నీటిలో అవతలి ఒడ్డుకు చేర్చి అక్కడి నుంచి ఆటోలో తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది గాయపడిన వ్యక్తిని సరైన సమయంలో వైద్యానికి తరలించే పరిస్థితి లేకపోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అపస్మారకం చెందడంతో సూళ్లూరుపేట లోని వైద్యులు మెరుగైన

చికిత్స కోసం తిరుపతి పట్టణానికి తరలించారు. ఆర్అండ్ బి అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా ఆ తీర ప్రాంత గ్రామ ప్రజలు ఇలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. తుపాను ప్రభావిత ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్లకు చెరువులకు పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయకపోవడం ప్రభుత్వం ప్రజల విమర్శలకు గురి కావడమే కాకుండా అధికారుల నిర్లక్ష్యం కళ్ల ఎదుటే కనిపిస్తోంది. ఇకనైనా మిజూరు ఆర్ అండ్ బి రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు ప్రజారోగ్య సేవలు తక్షణమే పొందేందుకు మార్గం ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు కోరారు

పేరడం గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

ప్రజాశక్తి -సత్యవేడు: పేరడం గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక తహశీల్దారు కార్యా లయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవేడు సిపిఎం మండల కార్యదర్శి రమేష్ మాట్లా డుతూ అనేక అవస్థలు పడుతూ గిరిజనులు తమకు స్థలాలు ఇవ్వాలని అనేక మార్లు తహశీల్దారుకి అర్జీలు ఇచ్చారన్నారు. గ్రామంలో గతంలో ఎమ్మెల్యే ని, ప్రజా ప్రతినిధులు అడ్డుకోగా ఆ గ్రామాన్ని సందర్శించి త్వరగా లే అవుట్లు, ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఆరు మాసాలు గడుస్తున్నా ఇంతవరకు అధికారులు స్పందించ లేదన్నారు. గ్రామంలో ఒకే ఇంట్లో మూడు కాపురాలు ఉంటూ ఆ భూముల్లో గుడిసెలు వేసుకునే ప్రయత్నం చేయగా మండల అధికారులు గుడిసెలను వేయకూడదని ఆంక్షలు పెట్టారని పేర్కొన్నారు. పెత్తందారులు వేసుకుంటే వారికి ఎలాంటి ఆంక్షలు చెప్పడం లేదని, గిరిజనులకు జానెడు స్థలం ఇవ్వకపోవడంతో గిరిజనులు ఆందోళన చేపట్టరన్నారు. ఈ మండలంలో అనేక చోట్ల ప్రభుత్వ భూములను యధా తథంగా ఆక్రమిస్తూ విక్రయాలు చేసుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసు కుంటుంటే అధికారులు ఎందుకు స్పందించరని సిపిఎం నాయకులు ప్రశ్నించారు. గతంలో అనేక ప్రభుత్వ భూముల్లో రెవెన్యూ బోర్డులు బోర్డులు నాటినా వాటిని అధికార పార్టీ నాయకులు ఆక్రమణలకు గురవుతున్నాయని వివిధ పత్రికల్లో వార్తలు వస్తు న్నా అధికారులు ఎందుకు స్పందించరని నిల దీశారు. గిరిజనులు జానెడు స్థలం ఇవ్వాలని కోరా రు. లేకుంటే గిరిజనులకు ఎర్రజెండా అండగా వుం డి గుడిసెలు వేయడానికి పోరాటం చేస్తుం దన్నారు. అనంతరం సత్యవేడు తహశీల్దారు కి గిరిజ నులతో కలిసి అర్జీ సమర్పిం చారు. స్పందించిన తహశీల్దారు రెండు రోజుల్లో లేఔట్ కు రూపకల్పన చేసి ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గిరిజనులు ధర్నాను విరమిం చారు. ఈ కార్యక్రమంలో మురళి, మునస్వామి, కృష్ణయ్య, అమ్ములు, ముత్తు, లక్ష్మి, శాంతి, నాగమ్మ, చెంచమ్మ, సుశీల, రాధా పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న గిరిజనులు

భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -రేణిగుంట : మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని రేణిగుంట తహశీల్దార్ కి సోమవారం డిసిసిబి మాజీ ఛైర్మన్ సిద్ధగుంట సుధాకర్ రెడ్డి, రేణిగుంట మాజీ జడ్పిటిసి తిరుమలరెడ్డి, ఎలమండ్యం పంచాయతీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకుడు గంగయ్య ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రేణిగుంట మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రభుత్వ భూములు కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమణలు చేస్తూ లేఔట్లు వేసి విక్రయిస్తున్నారన్నారు. తహశీల్దారు, పంచాయతీ తుడా అనుమతులు లేకుండా ఎవరైనా ప్లాట్లనుకుంటే భవిష్యత్తులో నష్టపోతారన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని , దీనిపై వారం రోజుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. మండలంలో ప్రభుత్వ భూములను పరిరక్షించి కాళహస్తిలో ఇచ్చిన జగనన్న లేఔట్లు లబ్ధిదారులకు రేణిగుంట మండలంలోని ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. భూ అక్రమాల వల్ల లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం రానున్నట్లు తెలిపారు. కురకాలువ కలినరి యూనివర్సిటీ ఎదురుగా లేవుట్ ఎవరు వేశారని అక్కడ ఉన్న దళారులను ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేదన్నారు.



తహశీల్దారుకి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

వ్యవసాయ కళాశాలలో క్రీడలు, సాహిత్య, సాంస్కృతిక సమ్మేళనం

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ రెండో విడత అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాహిత్య, సాంస్కృతిక సమ్మేళనం-2023-24 ను తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల వేదికగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయినట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకరరెడ్డి తెలిపారు. ఈనెల 12 నుంచి 15 వరకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో జరిగే ఈ సమ్మేళనానికి ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ, వ్యవసాయ ఇంజినీరింగ్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలకు చెందిన 678 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ స్టూడెంట్ ఆఫైర్స్ డాక్టర్ పి.సాంబశివరావు అధ్యక్షతన జరిగే ఈ క్రీడా, సాంస్కృతిక, సాహిత్య సమ్మేళనం ప్రారంభోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. డి భారతి, గౌరవ అతిథిగా డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జి.కరుణాసాగర్, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి రమణ హాజరవుతారని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకరరెడ్డి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన వివరించారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించండి

ప్రజాశక్తి- కేవిబిపురం: కేవీబి పురం మండలంలో గతవారం కురిసిన భారీ తుపాను కారణంగా రైతుల పంటలకు భారీగా నష్టం వాటిల్లిన రైతులను ఎకరాకు 30 వేల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు దాసరి జనార్దన్ కోరారు. ఈ మేరకు కెవిబి పురం తహశీల్దారు శ్రీదేవికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దాసరి జనార్ధన్, సిపిఎం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ మండలంలో కలత్తూరు, ఆరే, వగతూరు ,దిగవ పుత్తూరు, కోటమంగాపురం, ఓళ్లూరు, రాయపేడు, మహాదేవ పురం, కాట్రపల్లి ,రాజుల కండ్రిగ, ఎగువ పూడి, రంగయ్యగుంట, కాలంగి ,ఆధరం, సూరమాల, బ్రాహ్మణపల్లి ,కొత్తూరు, కోవనూరు, తిమ్మసముద్రం ,పవన వారి కండ్రిగ, అంజూరు, తదితర గ్రామాలలో

వందలాది ఎకరాలలో రైతులు అప్పు చేసి పెట్టుబడి పెట్టిన పంటలు వరి ,వేరుశనగ, మామిడి, చెరుకు, బొప్పాయి, జామ, కాకరకాయల తోటలు, తదితర పంటలకు భారీగా నష్టం చేకూరాయ ని ,రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే ప్రభుత్వం రైతులకు తగిన పరిహారం చెల్లించాలని కోరారు. మండలంలో తుఫాను దాటికి తీవ్రంగా దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మ తులు చేసి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఎగువపూడి గ్రామానికి వెళ్లే కాలంగి నదిపై హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాలని, వేములపూడి, కోట మంగాపురం , గ్రామాలకు వెళ్లే దారులకు కల్వర్టులు కొట్టుకు పోవడంతో ప్రజల ప్రయాణ సౌకర్యాలకు తీవ్రఇబ్బంది కలిగిందని ,యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. రోడ్లు,భవనాల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల తిమ్మసముద్రం, రాజుల కండ్రిగ, రాయపేడు, గ్రామాలలో ఆర్ అండ్ బి రహదారి కి ఆనుకొని ఉన్న రోడ్డును రైతులు పూడ్చి వేయడం వలన వర్షపు నీరు మొత్తం రహదారిపై ఏరులాగా ప్రవహిస్తుడడం దారుణం అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి రహదారి పక్కన కాలువలు తవ్వించి, బ్రిడ్జిలకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు.

ఎనర్జీ కన్జర్వేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మహిళ అధ్యయన కేంద్రం, బిసిడిఈ వారు సంయుక్తంగా, శ్రీ పద్మావతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు 'ఎనర్జీ కన్జర్వేషన్' పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి దేవి మాట్లాడుతూ శక్తి ఆదా చేయడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుజన్ కుమార్, జూనియర్ కళాశాల తెలుగు విభాగ అధ్యాపకురాలు డాక్టర్ జయమ్మ ఆహ్వానించారు. ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను ఎస్ వి యూనివర్సిటీ ఉమెన్స్ స్టడీస్ విభాగ అధ్యాపకురాలు డాక్టర్ జగదీశ్వరి వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి- వెంకటగిరి : స్థానిక 14 15 వార్డుల సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి?' కార్యక్రమం సోమవారం ముగిసింది. అవార్డు కౌన్సిలర్, జిల్లా గ్రంథాలయ శాఖ ఛైర్‌పర్సన్ దొంతు శారదా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు జగన్ పాలనను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, కౌన్సిలర్లు ధనియాల రాధమ్మ, కందాటి కళ్యాణి, విజయలక్ష్మి, ప్రభావతి, సుబ్బారావు,చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు మురళి, రాజారెడ్డి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు: వైసిపి

ప్రజాశక్తి - బాలాయపల్లి : ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని మండల వైసిపి అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మన్నూరు గ్రామ సచివాలయంలో 'జగనన్న ఆంధ్రకు ఎందుకు కావాలి?' అనేకార్యక్రమం ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మండల శాఖ అధికారులు, సచివాలయం అధ్యక్షులు తాళ్లూరు వెంకట బంగారు ప్రసాద్ చౌదరి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ ఛైర్మన్‌కు పరామర్శ

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్: తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని మున్సిపల్ వైస్ ఛైర్మన్ చాతరాసి బాలయ్య ను సోమవారం జిల్లా గ్రంథాలయ శాఖ ఛైర్‌పర్సన్ దొంతు శారద పరామర్శించారు. అనారోగ్యం కారణంగా ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకుని పట్టణంలోని తన నివాసం ఉంటున్న ఆయనను సాటి కౌన్సిలర్లు చంద్రశేఖర్ రెడ్డి, కళ్యాణి, ఆరిశంకరయ్య, పేర్నేటి సుబ్బారావు , వైసిపి నాయకులు చింతపట్ల మురళి పరామర్శించారు.

జగనన్న మళ్లీ రావాలి : టీటీడీ ఛైర్మన్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: అభివృద్ధి, సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అందిస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావలంటే నినాదంతో తిరుపతిలో సోమవారం జరిగిన కార్యక్రమాల్లో భూమన కరుణాకర రెడ్డి తిరుపతి ఎమ్మెల్యే హోదాలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకుంటాం: జడ్‌పిటిసి

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట మండలం మేనకూరు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సోమవారం వరద బాధితులకు నాయుడుపేట జడ్పిటిసి కట్టా జ్యోతి రెడ్డి స్థానిక వైసిపి నాయకులతో కలసి నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. మేనకూరు పంచాయతీలోని 535 కుటుంబాలకు వరద సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ సురేష్, కార్యదర్శి ఎం గోపాల్, వీఆర్వో శ్రీనివాసులు, కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ షేక్ రఫీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పసల పరంధామయ్య, పలువురు వైసిపి నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

తుపాను బాధితులను ఆదుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: తుపాను బాధితులను ఆదుకోవాలని సిపిఎం మండల నాయకులు గౌస్ బాషా స్థానిక మండల రెవెన్యూ అధికారి గౌరిశంకర్ రావుకు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల క్రితం తుపానుకు మండలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగి రైతులు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని, గ్రామాలన్నీ జలదిగ్బంధంలో మునిగిపోయాయని , దీని స్థితిలో వున్న రైతులను ఆదుకోవాలని కోరారు. విద్యుత్ సరఫరా సరిగా లేని ప్రాంతాల్లో వెంటనే మెరుగు పరచాలని కోరారు. తాగునీరు, నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వర్షాభావంతో ఇల్లు కూలిపోయిన వారిని అధికారులు గుర్తించి వెంటనే పక్కా గృహాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుర్రా కృష్ణమూర్తి, బిఎస్‌పి మండల అధ్యక్షులు సి శంకరయ్య, చెంగలరాయలు, మనోహరు పాల్గొన్నారు.

గూడూరు రూరల్: తుపాను వరద బాధితులను త్వరత గతిన ఆదుకోవాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కోరారు. చిల్లకూరు మండలం లోని లింగవరం అద్దేపల్లి, తీగపాలెం, మోమిడి పంచాయతీలో వరద బాధితులను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పది రోజులుగా పల్లెవనిదిబ్బ, తీగపాలెం, గోనుగుంట గ్రామాల్లో కరెంట్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఇప్పటివరకు అధికారులెవరూ రాలేదని, అధికారులు స్పందించి త్వరగా విద్యుత్ సౌకర్యాన్ని క్రమబద్ధికరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇంగిలాల కార్తీక్, ఆకుల సుధీర్, కొండూరు మహేష్, విజయ్, శ్రీనాథ్, సాయి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించాలని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ సోమవారం కలెక్టర్ ని కోరారు. ఆరుగాలం శ్రమించే రైతులకు అన్నీ కష్టాలే, రబీ పై ఎన్నో ఆశలు పెట్టుకుని సాగు చేపట్టిన రైతులకు ఆరంభంలోనే తుపాను తీవ్ర నష్టం చేసిందన్నారు. వరి, వేరుశనగలతో పాటు ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు ఊహించని నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.

ఘనంగా ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం

ప్రజశక్తి-తడ: మండలంలోని నాన్ భవిత సెంటర్ తడకండ్రిగలో ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రభుత్వం వారు ట్యాబులను సరఫరా చేశారు. ఈ ట్యాబుల ద్వారా విద్యార్థులకు బోధనను అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సురేష్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర నాన్ భవిత ఉపాధ్యాయులు కల్పన, ప్రియాంక, మంజుల, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్న వైసీపీ: మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచుల హక్కులను వైసిపి ప్రభుత్వం కాలరాస్తోందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ విమ ర్శించారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోనీ కల్యాణమండపంలో సర్పంచుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సర్పంచుల అద్వర్యంలో జరిగిన శంఖారావం కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి సర్పంచ్‌ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సర్పంచులు, టిడిపి నాయకులు బిల్లు చెంచురామయ్య, మట్టం శ్రావణి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లురాజు, కోటేశ్వరరావు, పులిమి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు మంజూరు చేయండి..

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ 27వ వార్డుకు చెందిన బొజ్జినత్తం బీసీ వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయం ఎదుట బుజ్జి నెత్తం గ్రామ ప్రజలు దళిత గిరిజన జిల్లా కార్యదర్శి వై నందయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి స్పందనలో అర్జీలు అందించారు. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ బొజ్జినత్తం బీసీలకి ఒకే కుటుంబంలో రెండు మూడు కాపురాలు ఉన్నారని, ఇంటి స్థలాలు గురించి అనేకసార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని, కూలి పనులకు వెళ్లి బాడుగలు కట్టలేక పోతున్నారని, ఆయన వాపోయారు. కలెక్టర్ స్పందించి, అర్హులకు ఇంటి స్థలాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జినత్తం గ్రామస్తులు, ఒశారద, బి లలిత, కే లక్ష్మి, ఆర్ శివ పాల్గొన్నారు.

నేడు నాయి బ్రాహ్మణుల రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని తిరుపతిలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకరాజు తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూకరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నాయి బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించిన వారికి మద్దతు ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కన్వీనర్ సురేంద్ర, రవి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పరమశివం, భాస్కరయ్య పాల్గొన్నారు.

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM, TIRUPATI. (Women's University)

e- Procurement Short Tender Notice

NIT No. 02/SPMVV/E.S/ELE/2023-24 Date. 01.12.2023

Tender are invited for the work of Electrical improvements for Sericulture Depatment in Sri Padmavati Mahila Visvavidyalayam (Women's University), Tirupati.

Bid document down loading start date	:12-12-2023 at 3.00 PM
Bid document down loading end date	:26-12-2023 at 3.30 PM
Last date & time for receipt of bids	:26-12-2023 up to 4.00 PM
Price bid (Financial bid) opening date	:27-12-2023 at 11.30 PM

Further details can be seen at Ape-procurement plot form in and University website www.spmvv.ac.in.

REGISTRAR